# అందరి ఆప్తుడు దాస్యం వినయ్‌భాస్కర్

- సినీ దర్శకుడు దాస్యం తరుణ్ భాస్కర్
- నగరంలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

కాజీపేట/న్యూశాయంపేట, నవంబర్ 24 : కష్టాలలో నేనున్నానంటూ వెంటనే స్పందించే అందరి ఆప్తుడు దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సినీ దర్శకుడు, హీరో దాస్యం తరుణ్ భాస్కర్ కోరారు. కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్‌లోనివినయ్‌భాస్కర్ గెలుపు కోసం శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురిని ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎలకంటి రాములు, మాజీ కార్పొరేటర్ మిడిదొడ్డి స్వప్న, డివిజన్ అధ్యక్షుడు కోటి లింగం పాల్గొన్నారు. అలాగే, పట్టణంలోని 47, 48, 62వ డివిజన్లలోని పలు బూత్‌ల కన్వీనర్లు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కాగా, 31,49వ డివిజన్లలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, ఏనుగుల మానసా రాంప్రసాద్, డివిజన్ ఇన్‌చార్జి జోరిక రమేశ్‌తో కలిసి చీఫ్‌విప్ సతీమణి రేవతి ప్రచారం నిర్వహించారు.


కాజీపేట : ప్రశాంత్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న దాస్యం తరుణ్ భాస్కర్


న్యూశాయంపేట : నూతన వధువును ఓటు అభ్యర్థిస్తున్న దాస్యం రేవతి

**Form C-1**

**Declaration about criminal cases**

(As per the Judjemnt Dated 25 th September 2018 of Hon'ble Supreme Court in W.P (civil)no. 536/2011 (Public intrest foundation&ors VS Union of India & Anr.)

Name and Adress of Candidate : **VINAY BHASKER DASYAM**
**H.No: 2-8-173, Waddepally,**
**Hanumakonda District - 506001.**
Name of the Political Party : **BHARAT RASHTRA SAMITHI**
Name of the Election : **GENERAL ELECTION TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**
Name of The Constituency : **105-WARANGAL WEST**

I **VINAY BHASKER DASYAM** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of The Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of of-fence(s) |
|---|---|---|---|---|
| 1. | **Hon'ble High Court of Telangana** | **CRLA No. 321/2021** | **Pending adjudication before High Court of Telangana** | **Sec.174 (A), 147 of Railway Act. Allegations of trespass on to the railway track with banners and flags demanding for separate Telangana State** |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1. | **Special Sessions Judge for Trial of Criminal Cases relating to elected MP's and MLA's of the state of Telan-gana, Hyderabad 28-07-2021** | **Allegations of trespass on to the railway track with banners and flags demanding for separate Telangana State. Fine.** | **Fine. * But after filing of nomination The Hon'ble High Court is pleased to allow the appeal setting aside the Hon'ble lower court order. Therefore as a responsible Citizen I am giving this information.** |

In the case of election to council of state or election to legislative Council MLA's, mention the election concerned in place of Name of constituency.


పార్టీలో చేరిన వారితో పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**చీఫ్‌విప్ వినయ్ భాస్కర్.. 350 మంది బీఆర్ఎస్‌లో చేరిక**

హనుమకొండ, నవంబర్ 24 : బీఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని చీఫ్‌విప్, బీఆర్ఎస్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని 47, 62, 63 డివిజన్లలోని వివిధ పార్టీలకు చెందిన 350 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ యువ నాయకులు పెసరు రవికిశోర్, రోహిత్ సింగ్ ఠాగూర్, లాల్ మహ్మద్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి వినయ్ భాస్కర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో, కష్టకాలంలో నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచానన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని ఇప్పటికే ఐటీ హబ్‌గా, ఎడ్యుకేషనల్ హబ్‌గా, కల్చరల్ హబ్‌గా తీర్చిదిద్దినట్లు చెప్పారు. యువతకు ఉపాధి కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను టాస్క్ వారి సహకారంతో నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో సుదర్శన్, ప్రవీణ్, రంజిత్, చంతమ్మ, ఆసిఫ్, అలీమ్, పాల్సన్, రాజు, మనోజ్‌తో పాటు 350 మంది ఉన్నారు.

## వినయ్‌భాస్కర్‌కు బీసీల సంపూర్ణ మద్దతు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 24 : పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కు బీసీలందరూ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు బీసీ సంఘాల ప్రతినిధులు రవీంద్రనాథ్, రామినేని రాజేశ్‌కుమార్, యాదయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యాంయాదవ్ తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన బీసీ ఇంటలెక్చువల్ ఫోరం సమావేశంలో వారు మాట్లాడారు. బీసీల్లోని అన్ని కులాలు ఏకమై వినయ్‌భాస్కర్‌ను గెలిపించుకోవాలన్నారు. ఈ మేరకు ఆదివారం హంటర్‌రోడ్డులోని విష్ణుప్రియగార్డెన్‌లో బీసీల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బీసీ కులాల విద్యావంతులు, మేధావులు హాజరుకావాలని కోరారు. సమావేశంలో జాతీయ నాయకుడు కోల జనార్దన్, వివిధ సంఘాల నాయకులు ఉపేందర్, దీకొండ సర్జుమోహన్, కూచనపల్లి మహేందర్, వేణుగోపాల్, తాడిశెట్టి క్రాంతికుమార్, నలుబోల రవికుమార్, లింగమూర్తి, రవీందర్, కటికిరెడ్డి మహేశ్వర్‌యాదవ్, పులి ప్రభాకర్, బచ్చు ఆనంద్, ఎంఎన్ మూర్తి, పులి శ్రీనివాస్, లింగమూర్తి, సురేశ్, వైద్యం రాజగోపాల్ పాల్గొన్నారు.

**ఆటో డ్రైవర్స్ యూనియన్ మద్దతు**

మడికొండ : అసెంబ్లీ ఎన్నికల్లో దాస్యం వినయ్‌భాస్కర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ట్రైసిటీ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు ముచ్చు భిక్షపతి తెలిపారు. ఈ మేరకు కాజీపేట మీడియా పాయింట్‌లో బీఆర్ఎస్ పార్టీకే సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కందుకూరి కృష్ణంరాజు, కోశాధికారి జేరిపోతుల వెంకటేశ్వర్లు, నాయకులు ఎర్ర రాజేశ్, చెరుకుపల్లి నాగరాజు, ఇసంపల్లి మధుకర్, నర్మట మధుకర్, రాజుగారి రాజేందర్, ఎస్.కె గౌస్‌పాషా, ఎండీ అజీమ్, అరూరి పరమేశ్వర్, శ్రీనివాస్, కేశవులు, సందెల పైడయ్య, దామెరుప్పుల రాజేందర్, గండికోట తిరుపతి, ఉపేందర్ పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అనాథాశ్రమం

హనుమకొండ, నవంబర్ 24 : సుబేదారిలోని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్ఫనేజ్ హోమ్ ఏర్పాటు చేసినట్లు సొసైటీ చైర్మన్ డాక్టర్ పీ విజయ్‌చందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, ట్రెజరర్ బొమ్మినేని పాపిరెడ్డి తెలిపారు. హనుమకొండ రాంనగర్‌లో ఏర్పాటు చేసిన ఈ హోంలో అనాథ పిల్లలకు ఉచితంగా విద్యతో పాటు వసతి కల్పించనున్నట్లు పేర్కొన్నారు. దీని నిర్వహణకు భోగవల్లి రాజేశ్వర్‌రావు మెమోరియల్ ట్రస్ట్ ఆర్థికసాయం అందిస్తుందని తెలిపారు. 6 నుంచి 18 ఏళ్లలోపు ఉన్న 30 మంది అనాథ పిల్లలకు ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. ఇది విజయవంతమైతే అమ్మవారిపేటలో అర ఎకరం భూమిని విరాళంగా ఇవ్వడానికి మేనేజింగ్ ట్రస్ట్ పాపారావు అంగీకరించినట్లు తెలిపారు. వివరాలకు 9849444454, 9154466212 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## వేయిస్తంభాల గుడిలో ధాత్రినారాయణస్వామి కల్యాణం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 24 : వేయిస్తంభాల గుడిలో తులసీదేవి లక్ష్మీదేవిగా, విష్ణుమూర్తిని ధాత్రినారాయణ స్వామిగా(ఉసిరిచెట్టు) వృక్షాలను ప్రతిష్ఠించి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం 3 వేల మంది భక్తులకు తాళ్లూరి వెంకటేశ్వర్‌రావు-మంజుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. వైదిక కార్యక్రమాలను పండితులు గదిమెళ్ల విజయ కుమారాచార్యులు,గంగు ఉపేంద్రశర్మ,కలకుంట్ల మేఘనాథాచార్యులు నిర్వర్తించారు.

## 'ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం'

హనుమకొండ, నవంబర్ 24 : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అన్నారు. కలెక్టరేట్ ఆవరణలోని టీఎన్జీవో భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవాలన్నారు. బైరి సోమయ్య, పుల్లూరి వేణుగోపాల్, శనిగరపు శ్యామ్ సుందర్, కత్తి రమేశ్, భూక్యా రాము, మోయిజ్, లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.